అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 307 | 18-12-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2

## ప్రధాని నరేంద్ర మోదీకి
# అరుదైన గౌరవం

**ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**



భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు.

## తెలంగాణలో ముగిసిన
# పంచాయితీ ఎన్నికలు

మూడో విడతలో పలు
చోట్ల స్వల్ప ఘర్షణలు
ఉదయం నుంచే క్యూలో
నిలబడ్డ ఓటర్లు

2 లో..





తెలంగాణలో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. గ్రామాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రానుపోను కిరాయి డబ్బులు ఇచ్చి రప్పించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు.



2

## రాజధాని కాలుష్యంపై ఆందోళన

**50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం**

## 22న సర్పంచ్‌ల
# ప్రమాణ స్వీకారం

### 20నుంచి 22కు వాయిదా వేసిన ప్రభుత్వం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.



2

## జర్మనీలో రాహుల్ పర్యటన

**మ్యూనిచ్‌లో బిఎండబ్ల్యూ ప్లాంట్ సందర్శన తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన**

## స్పీకర్ ప్రసాద్ కుమార్
# పంచతంత్రం

ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు
తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే
అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు.

2 లో..



## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు
# గట్టిగా బుద్ధి

**గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం**
**తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు**



వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు
# చేరుకున్న రాష్ట్రపతి





**ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం**



హైదరాబాద్, శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవా లు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

### ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

## రాజధాని కాలుష్యంపై ఆందోళన

### 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది. ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (ఖజఅఅ)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జర్మనీలో రాహుల్ పర్యటన

### మ్యూనిచ్‌లో బీఎండబ్ల్యూ ప్లాంట్ సందర్శన

### తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన

**బెర్లిన, అక్షరకలం ప్రతినిధి**

జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు.ూహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపిసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది.

# తెలంగాణలో ముగిసిన పంచాయితీ ఎన్నికలు

### మూడో విడతలో పలు చోట్ల స్వల్ప ఘర్షణలు

### ఉదయం నుంచే క్యూలో నిలబడ్డ ఓటర్లు



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. గ్రామాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రానుపోను కిరాయి డబ్బులు ఇచ్చి రప్పించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు. కాగా, మొదటి, రెండో విడతల ఎన్నికల మాదిరిగానే మూడో విడత తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా కొనసాగాయి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది. పోలింగ్ బూత్‌లో ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ పోలింగ్ ఏజెంట్లపై కాంగ్రెస్ పార్టీకి చెందినవారు దాడికి పాల్పడ్డారు. తమకు ఓట్లు వేయాలంటూ కాంగ్రెస్ ఏజెంట్లు పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తుండటంతో బీఆర్ఎస్ ఏజెంట్లు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. దీంతో నలుగురు గాయపడ్డారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు.. గాయపడిన వారిని పరిగి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇక రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అస్మత్‌పూర్‌లో ఉద్రిక్తత నెలకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థి పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో సర్పంచ్ అభ్యర్థి సహా పలువురు గాయపడ్డారు.పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చీ వేసుకు కూర్చున్నారు. ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన సొంత గ్రామం దోమ మండలంలోని శివారెడ్డిపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే మొదటి రెండు దశల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో ఓటమిని ఎదురుచూశారు. అలా తనకు కూడా కావొద్దని అనుకున్నారో ఏమో.. ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చి వేసుకుని కూర్చుకున్నారు. ఓటేయడానికి వెళ్లే వారిని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలంటూ విజ్ఞప్తి చేసారు. ఎన్నికల నియమావలికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రం వద్ద కూర్చున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. సొంత ఊరిలో ఓడిపోతే పరువుపోతుందనే ఉద్దేశంతోనే ఆయన ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ది

### గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

### తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ ప్లలెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. ప్లలెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా ప్లలెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి పేర్కొన్నారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

### ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

### తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే

### అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

**హైదరాబాద్,**

ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.



## స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

# ఆపరేషన్ సిందూర్ వ్యవహారం

**పృథ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు**

**క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన**




**ముంబై,**

ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చవాన్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెళిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై భాజపా జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండించలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు. ఇక, భాజపా నేతల ప్రతిస్పందనల క్రమంలో చవాన్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'ఇప్పుడు దీని గురించి నేను ఇంకేమీ చెప్పాలనుకోవడం లేదు. కానీ నేను ఎలాంటి క్షమాపణ చెప్పను. దాని అవసరం లేదు. నేను ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని విలేకరులతో అన్నారు.

# వాజ్‌పేయ్‌ను రాష్ట్రపతి చేయాలనుకున్న బిజెపి

## వాజ్‌పేయ్ తిరస్కరణతో వెనక్కి తగ్గిన పార్టీ అశోక్ టండన్ పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ప్రస్తావన

**న్యూఢిల్లీ,**



రాష్ట్రపతిగా వాజ్‌పేయి, ప్రధానిగా అద్వానీని చేయాలనుకున్నారా..బిజెపి చేసిన ఈ ప్రయత్నం విఫలం అయ్యిందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వాజ్‌పేయీ మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ఇప్పుడీ విషయాలు చర్చకు వస్తున్నాయి. అయితే వాజ్‌పేయ్ తిరస్కరణతో ఈ వ్యవహారం బయటరకు ర ఆకుండా పోయిందని తెలుస్తోంది. భారత రాష్ట్రపతి అభ్యర్థిగా ఏపీజే అబ్దుల్ కలామ్ పేరును ఎన్నుకోవడానికి ముందు ఆ పదవికి భాజపా అటల్ బిహారీ వాజ్‌పేయీ పేరును ప్రతిపాదించిందట. ఆ సమయంలో వాజ్‌పేయీ మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్' లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. వాజ్‌పేయీ పేరును రాష్ట్రపతి పదవికి ప్రతిపాదించి, ప్రధాని స్థానంలో ఆ పార్టీ అగ్రనేత ఎల్.కె.అద్వాణీని ఎన్నుకోవాలని భాజపా సూచనలు చేసినట్లు అశోక్ టండన్ పేర్కొన్నారు. అయితే పార్టీ చేసిన ఈ ప్రతిపాదనను అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ నిరాకరించినట్లు తెలిపారు. ప్రధానిగా ఉన్న తాను రాష్ట్రపతి పదవికి మారడం సరైన చర్య కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం ^డిని అయినప్పటికీ.. మెజారిటీ ఆధారంగా రాష్ట్రపతి పదవిని పొందలేనని వాజ్‌పేయీ పేర్కొన్నట్లు అశోక్ టండన్ తెలిపారు. రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం కుదిరేలా చర్చలు జరపడానికి ప్రధాన ప్రతిక్షమైన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్ సింగ్‌లను ఆయన ఆహ్వానించారన్నారు. అనంతరం రాష్ట్రపతి స్థానానికి ఎన్డీఏ తరఫున ఏపీజే అబ్దుల్ కలామ్‌ను అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారన్నారు. దీనికి కాంగ్రెస్ కూడా మద్దతు తెలపడంతో 2002లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతిపక్షాల మద్దతుతో అబ్దుల్ కలామ్ భారత రాష్ట్రపతిగా ఎన్నికైనట్లు తెలిపారు. వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోని అనేక ఘటనలను అశోక్ టండన్ తన పుస్తకంలో వివరించారు. అటల్–అద్వానీలకు విధానపరమైన అంశాలపై విభేదాలు ఉన్నప్పటికీ.. భారత రాజకీయాల్లో వారి భాగస్వామ్యం, సహకారం సమతుల్యతకు చిహ్నంగా ఉండేదన్నారు. వారి దిశానిర్దేశరలో భాజపా మరింత అభివృద్ధి చెందినట్లు రాసుకొచ్చారు. మొత్తంగా అద్వానీకి అదృష్టం కలసి రాలేదు. వాజ్‌పేయ్ తరవాత పదేళ్లు యూపిఎ పాలన సాగింది. ఆ సమయంలో రెండుసార్లు ఎన్నికల్లో బిజెపి ప్రతిపక్షానికే పరిమితం అయ్యింది. ఆ తరవాత మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించడంతో ఇక అద్వానీకి అవకాశం లేకుండా పోయింది.

# మాయ చేస్తోన్న బంగారం...వెండి

**అనూహ్యంగా ధరల్లో భారీ పెరుగుదల**



**న్యూఢిల్లీ,**

బంగారం, వెండి ధరల ర్యాలీ మళ్లీ మొదలైంది. మంగళవారం కాస్తంత తగ్గినట్టు అనిపించిన బంగారం, వెండి ధరలు బుధవారం ట్రేడింగ్ ప్రారంభం కాగానే ఆకాశాన్ని తాకాయి. పేదల బంగారంగా పేరుపడ్డ వెండి ధర వేగంగా పెరగడం చూసి జనాలు హడలిపోతున్నారు. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 11.00 గంటలకు భారత్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,510కు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఇది రూ.650 అధికం. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.600 మేర పెరిగి 1,23,300కు చేరుకుంది. వెండి ధర మాత్రం సామాన్యులను హడలెత్తించే స్థాయిలో పెరిగింది. ట్రేడింగ్ మొదలైన గంటల వ్యవధిలోనే ఏకంగా రూ.8900 మేర పెరిగి రూ.2,08,000కు చేరుకుంది. చెన్నైలో 24 క్యారెట్ పసిడి (10 గ్రాములు) ధర గరిష్ఠంగా రూ.1,35,280కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ఇదే రేటు కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,24,000గా హైదరాబాద్, విజయవాడల్లో రూ.1,23,300గా ఉంది. కిలో వెండి ధర చెన్నైలో అత్యధికంగా రూ.2,22,000కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ధర ఇదే రేంజ్‌లో కొనసాగుతోంది. బుధవారం ట్రేడింగ్‌లో ఇప్పటివరకూ బంగారం ధరలు అర శాతం మేర పెరగ్గా వెండి ఏకంగా 4 శాతం మేర పెరిగిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నిరుద్యోగిత పెరుగుతుండటంతో ఫెడ్ రేట్ కోత మళ్లీ ఉంటుందన్న అంచనాలు, ఇతర సానుకూల భౌగోళిక రాజకీయ అంశాలు ధరలకు రెక్కలొచ్చేలా చేశాయి.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

**రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్**

**అమరావతి,**

మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్–1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎఎన్‌ఆర్ కాలేజీకి నాగార్జున 2కోట్ల విరాళం



**విజయవాడ,**

ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల





వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుపున రూ.2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు అనుకూలంగా పోలీసులు తీరు

**మండిపడ్డ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సునీత**

**కుటుంబ సభ్యులుతో కలసి ఓటేసిన మాజీమంత్రి**

**మెదక్,**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తూ బీఆర్‌ఎస్ మద్దతుదారుల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం స్థానిక ఎన్నికల సందర్భంగా స్వగ్రామమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయకపోగా.. గ్రామాల్లో ఓటర్లను మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధమైన చర్యగా ఆమె విమర్శించారు. పోలీసులు గత రెండు మూడు రోజులుగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యకర్త ఇంట్లోకి చొరబడి



కొట్టడం అమానుషమని అన్నారు.అలాగే కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో బీఆర్‌ఎస్ మాజీ జడ్పిటిసి ఇంట్లో లిక్కర్ అమ్ముతున్నారంటూ హడావుడి చేయడం రాజకీయ కక్షతో చేసిన చర్యగా ఆరోపించారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిన్న రాత్రి పోలీసుల పహారాలోనే డబ్బులు తీసుకువచ్చి లైట్లు ఆపేసి కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంపిణీ చేశారని ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలకు పోలీసులు మౌనసాక్షిగా ఉండటం ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు.ఈ ఘటనలపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి రో÷–లడెక్కి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్‌ఎస్ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి, కుంట లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# 8 నెలలుగా కాలువ మరమ్మత్తులపై నిర్లక్ష్యం

**ఫ్లెక్సీతో నిరనస తెలుపుతున్న కాంప్లెక్స్ వ్యాపారులు**

నిజామాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉరి వేసుకున్న నిజామాబాద్ అభివృద్ధి పేరిట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కలకలం రేపింది. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న లలిత కాంప్లెక్స్ షాప్ రెండర్స్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ జిల్లాలో చర్చకు దారి తీసింది. మురికి కాలువ మరమ్మతుల కోసం మున్సిపాల్ సిబ్బంది గత 8 నెలల క్రితం జేసీబీ ద్వారా పనులు చేపట్టి ఇప్పటివరకు దాన్ని పూడ్చలేదని, ఈ సందర్భంగా మురికి కాలువను సరి చేయమని లలిత కాంప్లెక్స్ షాప్ రెంటల్స్ అందరూ కలిసి మున్సిపాలిటీ సిబ్బందికి ,ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశారు. అయినప్పటికి ఎటువంటి స్పందన రాలేదని మురికి కాలువ నుండి వచ్చే దుర్వాసన, విపరీతంగా పెరుగుతున్న దోమల ద్వారా కాంప్లెక్స్ వాళ్లందరూ అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయని తమ సమస్యను పరిష్కరించే నాధుడే కరువాయాలని కాంప్లెక్స్ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బస్టాండ్ పక్కనే ఉన్ మురికి కాలువను చూసుకుంటూ ఎన్నోసార్లు ప్రయాణం చేసిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, ఎంపీలకు సమస్య దృష్టికి రావడం లేదని, సమస్య తీరడం లేదు అని ఫ్లెక్సీలో పేర్కొన్నారు. కాగా, ఫ్లెక్సీలు చూసిన వారంతా సమస్య ఈ ఒక్క ప్రాంతంలో మాత్రమే కాదని నగరం మొత్తం మురికి రోడ్ల పైన గుంతలు, ఎత్తు పెరిగిన మాన్ హోల్స్ తో పట్టణంలో ప్రతి చోట సమస్యలు ఎదురవుతున్నాయని, పట్టించుకునే వారే లేరని చర్చించుకోవడం గమనార్హం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎన్నికల సంస్కరణలపై ఆసక్తిలేని కాంగ్రెస్ ?

**కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నానా తంటాలు పడుతోంది. పదేళ్లపాటు యూపిఎ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్లు ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానం తరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటు లో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌళిక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోంమంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలె అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యవక్తిని చీఫ్ జడ్జిగా నియమించారు.ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు.**

ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికారం కోల్పోతే ఓట్ చోరీ జరగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు.



నిజానికి సర్‌పై చర్చలో ప్రధాన అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమంగా వసలవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన వారు మరో రాజకీయ పార్టీలో చేరటం ఆనవాయితీగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోక పోవడం అధికార పార్టీ తప్పిదంగా గుర్తించాలి. ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్టు చెప్పుకోవటం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరోటి కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలామంది చట్టసభల సభ్యుల్లో కనపడడం లేదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడా కాదా అన్నది కూడా తేల్చడంలో ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుంటే బాగుండేది. కానీ ఎన్నికల సంస్కరణలకు ఎవరు కూడా సిద్దంగా లేరని అర్థం అవుతోంది. అందుకే చర్చ అసమగ్రంగానే సాగింది.

## ఆరోగ్య వ్యవస్థలో మార్పులకు యత్నం

**నిపుణుల ఆలోచనలకు అనుగుణంగా మార్పులు**

**మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి**

**అమరావతి,**

రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడం జరుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 10 వ్యాధులను మ్యాపింగ్ చేసి ఎక్స్‌పర్ట్స్ ఆలోచనలకు అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయటం జరుగుతుందని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్స్‌తో ఉండే శాస్త్రవేత్తలు ఈ గ్రూప్‌లో ఉన్నారని తెలిపారు. దేశ విదేశాలలో ఉన్న ఈ సైంటిస్ట్‌లు వర్చువల్ విధానంలో మొదటి సమావేశానికి హాజరయ్యారన్నారు. వ్యక్తిగత చికిత్స అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్ పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థని పటిష్టత చేసే యోచనలో ముందుకి వెళు తున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఫీల్డ్ విజిట్ చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇక.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై మంత్రి స్పందించారు. కోటి సంతకాల రాద్ధాంతం మొదలైందని.. ఇది కోడి గీతల కార్యక్రమం అంటూ ఎద్దేవా చేశారు. సుపరిపాలన యాత్రలో ఎవరు కూడా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనలేదని తెలియజేశారు. లక్షల మందిలో కనీసం ఒక్కరు కూడా సంతకం చేసిన దాఖలు లేవన్నారు. గ్రామ, పట్టణ, కళాశాలలో కానీ పేదలలో ఎలాంటి చర్చ లేదన్నారు. కార్యకర్తలకు సంతకాలు పెట్టి చేతులు వాసిపోతున్నాయని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈూగా.. ఈరోజు సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. ఈ సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ బాబు ఆలోచన

**మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభం**

**ఏవియేషన్ అభివృద్ధి ఘనత ప్రధాని మోడీదే**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**విశాఖపట్నంఅమరావతి,**

విశాఖ ప్రపంచానికే కేంద్రంగా తయారవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినది ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అని చెప్పుకొచ్చారు. మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభమవుతుందని.. మరో నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఏవియేషన్ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. మనదేశంలో ఏవియేషన్ అభివృద్ధి చెందుతుందంటే ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు. సాధారణ వ్యక్తి విమానంలో ప్రయాణం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎయిర్ క్రాఫ్ట్ సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ – మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఇస్తున్నారని తెలిపారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీకి 136 ఎకరాల భూమిని ఇచ్చారని అన్నారు. భవిష్యత్ తరాలకు ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విమానయాన రంగంలో ట్రైనింగ్ కెపాసిటీ ఇంకా పెరగాల్సి ఉందని.. దీనికి జీఎంఆర్ – మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్– మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించా లన ఁకున్నామని.. కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం–విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ఈ ప్రాజెక్టులో కీలకం కానున్నారు. దీనికి జీఎంఆర్–మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేశారు.

## వైసిపి కోటి సంతకాల సేకరణ బూటకం

**పిపిపి మోడల్‌తో 250 సీట్లు పెంచుకునే అవకాశం**

**పార్లమెంటరీ స్టాండిగ్ కమిటీ సూచనలు కూడా చేసింది**

**రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

విజయవాడ, వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ నాటకమంతా ఒక బూటకమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభివర్ణించారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి.. ప్రవేటీకరణకు ఉన్న వ్యత్యాసాన్ని సైతం గుర్తించకుండా దుష్ప్రచారం చేస్తోందంటూ వైసీపీపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ పీపీపీ విధానం వల్ల కలిగి ప్రయోజనాలను ఆయన సోదాహరణగా వివరించారు. ఒక్కో మెడికల్ కాలేజీలో 250 యూజీ సీట్లు పెంచుకునే వెసులుబాటు ఉందని తన నివేదికలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల వ్యవహారంలో పీపీపీ విధానంలో వెళ్లాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. అలాంటి వేళ పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసింది. దీనిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం విజయవాడలో స్పందించారు. ఈ సిఫార్సులు వైసీపీకి చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో.. ఎక్కువ మందికి వైద్య విద్య అందించాలంటే ఈ విధానం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై హైకోర్టు సమర్థించినా ప్రతిపక్ష నేతల్లో మార్పు కనిపించక పోవడం దురదృష్టకరమని చెప్పారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఎక్కడైనా చర్చకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైసీపీ నేతలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టడం ద్వారా వైద్య విద్య మెరుగుపడటంతోపాటు నిరుపేదలకు మెరుగైన వైద్యం సాయం అందించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదనంగా 220 సీట్లు రాష్ట్రంలో పెరగడంతో పాటు, 110 సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలో పెరగనున్నాయన్నారు. వైసీపీ పాలనలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ. 8,400 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి చేతులు దులుపుకున్నారని వివరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం కట్టబెడితే, 17 మెడికల్ కాలేజీలు నిర్మించలేని.. మీరు నేడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అంటూ వైసీపీ నేతల వైఖరిని ఆయన ఎండగట్టారు. రానున్న రెండేళ్లలో కాలేజీ నిర్మాణాలు పూర్తి చేసి, రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 1750 సీట్లు పొందేందుకు వెసులుబాటు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వమే వైద్య కళాశాలలు, ఆసుపత్రుల యాజమాన్యాన్ని కొనసాగిస్తుందని.. ప్రవేట్ భాగస్వామి కేవలం మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణలో సహాయం అందిస్తుందని ఆయన వివరించారు. సామాన్య ప్రజల విషయం పక్కన పెడితే, మీరు చేస్తున్న నిరసనలకు కనీసం వైసీపీ కార్యకర్తల నుంచి కూడా స్పందన కరువైందని అన్నారు.

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్దిలో దూకాలి

**పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి**

**రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి**

**సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి**

**ఖమ్మం**

కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

## ఇంటర్ పరీక్షలో స్వల్ప మార్పు

**మార్చి 3 నాటి పరీక్ష 4కు వాయిదా**

**హైదరాబాద్,**

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మరుసటి రోజు అంటే మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 3న హోలీ పండగ ఉండటంతో పరీక్షల తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించింది. మిగతా పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది.

## జనవరి 3 నుంచి టెట్ పరీక్షలు

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జనవరి –2026 పరీక్షల షెడ్యూల్‌ను సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రతి రోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. సెషన్–ఎ పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగుతుంది. సెషన్–ఎఎ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

## గ్రామాల అభివృద్ది లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు

**42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం**

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**

**హైదరాబాద్,**

తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రామస్థాయిలో సత్తా చాటిందన్నారు. సమ్మక్క–సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించదు. రాళ్లు కాదు.. రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీ అస్థిత్వానికి నిదర్శనం. ఇళ్ల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నరలో కొన్ని వేల ఇళ్లు ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్–1, గ్రూప్–2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారింది. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ గెలిస్తే భూములు లాగేసుకుంటారని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం నీచమైన రాజకీయం. మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## పేదలఅకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

**బాపట్ల,**

ఆర్థికంగా వెనకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని తెదేపా కార్యాలయంలో 41 మందికి రూ.86 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.10 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఏ పేదవాడికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందలేదన్నారు. కోటి సంతకాలంటూ వైకాపా నేతలు నాటకాలు మొదలుపెట్టారని మంత్రి విమర్శించారు. రెండేళ్లలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ.. మెడికల్ కాలేజీలపై లేదని విమర్శించారు. 2019–24లో రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు


**ఉద్యోగాలు పొందిన వారికి సిఎం, డిప్యూటి సిఎం అభినందనలు**

**అమరావతి**

ఏపీలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనితలు నియామక పత్రాలు అందచేశారు. అలాగే వారిని అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. పాడేరుకు చెందిన గిరిజన యువకుడు బాబురావును సీఎం చంద్రబాబు అభినందించారు. అతడు మరింత ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. అఖిల భారత సర్వీసు సాధించి జిల్లాకు ఎస్పీ కావాలన్నారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ.. తన ఊరికి రహదారి వేయాలని సీఎం చంద్రబాబును కోరారు. ఆ బాధ్యత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బలభద్రపురం గ్రామానికి చెందిన మణికంఠ సైతం ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. మణికంఠ బీఎస్సీ కెమిస్ట్రీ చదవి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారని సీఎం చంద్రబాబు వివరించారు. చిన్నతనం నుంచి ప్రభుత్వ ఉద్యోగం చేయాలని గుంటూరు అర్బన్ ప్రాంతానికి చెందిన కాశింశెట్టి అఖిల్ గోపీచంద్‌కు ఉండేదన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట






## మెస్సిని కలిసిన జై షా

అర్జెంటినా ఫుట్?బాస్ దిగ్గజం లియోనల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా పర్యటన ముగిసింది. సోమవారం దిల్లీ ఈవెంట్?తో మెస్సి టూర్ కంప్లీట్ అయ్యింది. మూడు రోజులుగా భారత పర్యటనలో ఉన్న మెస్సి సోమవారం దిల్లీలో సందడి చేశాడు. దిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెస్సి పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మెస్సిని ఐసీసీ ఛైర్మన్ జై షా, దిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ కలిశారు.మెస్సికి జై షా స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. మెస్సికి భారత క్రికెట్ జట్టు జెర్సీ, బ్యాట్‌ను బహుకరించాడు. అలాగే మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్? టికెట్ ఇచ్చారు. ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో %ఖూూ%ను ఢీ కొట్టింది. ఫిబ్రవరి 7న వాంఖడే వేదికగా జరిగే ఈ మ్యాచ్‌ను చూసేందుకు రావాలని మెస్సిని జై షా కోరాడు. ఈ మేరకు మ్యాచ్‌కు సంబంధించిన టికెట్‌ను అతడికి అందించాడు. ఇక ఈ ఈవెంట్?లో మెస్సి పిల్లలతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడాడు. అతడిని చూసేందుకు వేలాది ప్రేక్షకులు వచ్చారు.ఈ సందర్భంగా మెస్సి స్టేడియంలోని ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపాడు. తాను మళ్లీ కచ్చితంగా భారత్?కు వస్తానని చెప్పాడు. "భారత్?లో గతకొన్ని రోజులుగా మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు. ఇది నాకు ఓ ప్రత్యేకమైన అనుభవం. ఇక్కన నేను ఉన్నది మూడు రోజులే. తక్కువ సమయంలోనే మీ నుంచి ఇంత ప్రేమ పొందడం చాలా అద్భుతంగా ఉంది. నాపై మీకు అభిమానం ఉంటుందని తెలుసు. కానీ ఇక్కడ ప్రత్యక్షంగా అనుభవించడం అద్భుతంగా ఉంది.



## అదృష్టం అంటే షెఫాలీదే

గత రెండు నెలల్లో యువ క్రికెటర్ షెఫాలీ వర్మ జీవితంలో జరిగింది నిజంగా ఓ మిరాకిల్ అని చెప్పవచ్చు. మొదట్లో అవకాశం దక్కకపోయినా, అదృష్టం రూపంలో ఆమెకు ఆ ఛాన్స్ లభించింది. ఆ అవకాశాన్ని షెఫాలీ అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నారు. దాని ఫలితమే ఇప్పుడు ఐసీసీ కూడా ఆమె ప్రతిభను గుర్తించింది. వరల్డ్ కప్ ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన చేసిన షెఫాలీ వర్మ, నవంబర్ నెలకు గాను ఐసీసీ మహిళా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ఎంపికయ్యారు. మహిళల వన్డే వరల్డ్ కప్ కోసం మొదట్లో ప్రకటించిన భారత జట్టులో షెఫాలీ వర్మకు స్థానం దక్కలేదు. కానీ సెమీఫైనల్‌కు కొద్ది రోజుల ముందు భారత ఓపెనర్ ప్రతికా రావల్ గాయపడటంతో, షెఫాలీకి జట్టులోకి వచ్చే అవకాశం దొరికింది. వరల్డ్ కప్ మధ్యలో టీమిండియాలో చేరిన షెఫాలీ, సెమీఫైనల్‌లో రాణించలేకపోయింది. కానీ ఫైనల్ మ్యాచ్‌లో ఆమె 78 బంతుల్లో 87 పరుగుల ధనాధన్ ఇన్నింగ్స్ ఆడింది. టీమిండియా వరల్డ్ కప్‌ను గెలవడంలో ఈ ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. వరల్డ్ కప్ ఫైనల్‌లో షెఫాలీ వర్మ కేవలం బ్యాటింగ్‌తోనే కాదు, బౌలింగ్‌తో కూడా అదరగొట్టింది. 87 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడే క్రమంలో ఆమె, సీనియర్ ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది.

## మెస్సీ ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లే..!

లియోనల్ మెస్సీ మన గడ్డ మీద అడుగుపెడుతున్నాడు అంటే ఫుట్ బాల్ అభిమానులంతా అతని ఆటను చూడొచ్చు అని ఆశపడ్డారు. ప్రంపంచంలో అత్యధిక మంది వీక్షించే ఈ గేమ్‌లో గొట్ వస్తున్నాడు అంటే... కళ్ల ముందే మాయచేసే అతని పాదాల మాయాజాలాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చని సగటు అభిమాని ఆశపడ్డాడు. హైదరాబాద్‌లో మెస్సీకి..తెలంగాణ సీఎంకు మ్యాచ్ ఉంటుందని కూడా ప్రచారం చేశారు. కానీ మెస్సీ మన హైదరాబాద్‌లోనే కాదు.. కోల్‌కతా, ముంబైలలో ఎక్కడా మ్యాచ్ ఆడలేదు. ఫుట్‌బాల్ అంటే పిచ్చి ఉన్న కోల్‌కతా ప్రేక్షకులైతే.. మైదానాన్ని ధ్వంసం చేసి పడేశారు. జనాలు అంత అశపడుతున్నా.. మెస్సీ ఎందుకు కాలు కదపలేదు. హైదరాబాద్‌లో అయినా కోల్‌కతానే కాదు.. ఇంకెక్కడా మెస్సీ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడడు. దీనికి కారణం ఈగో కాదు ..దీనికి అనేక ఆర్థిక లావాదేవిలు, స్పోర్ట్స్ మేనెజ్‌మెంట్, రిస్క్ అసెస్‌మెంట్, ఇన్సూరెన్స్ ఇలా చాలా కారణాలున్నాయి. మెస్సీ అనే వ్యక్తి కేవలం ఓ ఫుట్ బాలర్ కాదు. అతను వేల కోట్ల రూపాయల అసెట్. అతని ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లతో ముడిపడి ఉంటుంది. అతను మాట్లాడినా.. కాలు కదిపినా లేదా కదపకపోయినా.. చాలా "లెక్కలు" ఉంటాయి. ఖాళీగానే ఉన్నాడు కదా.. ట్రాక్ ప్యాంట్ ఎందుకు.. ? షార్ట్స్ వేసుకుని వచ్చేయొచ్చుగా అన్నట్లు ఉండదు. అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు.అవును.. .మీరు చదివింది నిజమే..







## రిషబ్ పంత్ రికార్డ్ బ్రేక్ అవుతుందా..?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మినీ వేలం క్రికెట్ అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మినీ వేలం డిసెంబర్ 16వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబిలో షురూ కానుంది. మొత్తం 10 జట్లు కలిపి రూ. 237.55 కోట్ల పర్స్ అందుబాటులో ఉండగా, సుమారు 350 మంది ఆటగాళ్లు వేలంలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే జట్లలో ఖాళీలు పరిమితంగా ఉండటంతో.. వీరిలో కేవలం 77 మంది ఆటగాళ్లకు మాత్రమే ఒప్పందాలు దక్కే అవకాశం ఉంది. ఈ మినీ వేలంలో బేస్ ధరల విషయంలోనూ ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. అత్యధికంగా 40 మంది ఆటగాళ్లకు రూ. 2 కోట్ల బేస్ ధర ఉండగా, అత్యల్పంగా 227 మంది ఆటగాళ్లకు రూ. 30 లక్షల బేస్ ధర నిర్ణయించారు. సాధారణంగా మినీ వేలంలో జట్లు కొద్దిమంది కీలక ఆటగాళ్లపై భారీ మొత్తాలు వెచ్చిస్తుంటాయి. ఇప్పటివరకు వేలం చరిత్రలో ఆరుగురు ఆటగాళ్లు రూ. 16 కోట్లకు పైగా ధరకు అమ్ముడుపోయారు.

## షాహిన్ అఫ్రిదిపై సస్పెన్షన్



పాకిస్థాన్ ప్రీమియం బౌలర్‌గా చెప్పుకునే షాహీన్ షా అఫ్రిదికి ఘోర అవమానం ఎదురైంది. నిబంధనలకు విరుద్ధంగా బౌలింగ్ చేయడంతో ఫీల్డ్ అంపైర్ అతని బౌలింగ్‌ను రద్దు చేశాడు. ఓవర్ మధ్యలోనే అతనిపై సస్పెన్షన్ విధిస్తూ ఈ చర్యలు తీసుకున్నాడు. ఈ ఘటన ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో చోటు చేసుకుంది. ఈ అనూహ్య సంఘటనతో అఫ్రిది అవాక్కయ్యాడు. బీబీఎల్‌లో షాహీన్ షా అఫ్రిదికి ఇది అరంగేట్ర మ్యాచ్ కావడం కొసమెరుపు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# మహేశ్వరం కందుకూరులో మూడవ విడత ప్రశాంతం

### ముగిసిన పోలింగ్ ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు







**మహేశ్వరం, డిసెంబర్ 17,(అక్షర కలం)**

మహేశ్వరం కందుకూరు మండల కేంద్రాలలో స్థానిక ఎన్నికల భాగంగా మహేశ్వరం 80.01 పోలింగ్ నమోదు అయ్యింది. కందుకూరు మండల కేంద్రాలలో 86.73 శాతం పోలింగ్ నమోదయింది.మూడో విడత ఎన్నికల్లో కందుకూరు, మహేశ్వరం మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలలో పోలింగ్ భారీగా నమోదయింది. ఓటర్లు ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు పోలింగ్ లో పాల్గొన్నారు. ఉదయం నుండి గంట వరకు ఓటర్లు బారులు తీరారు. ముఖ్యంగా హైదరాబాద్ వివిధ ప్రాంతాలలో ఉన్న ఓటర్లు ఓటు వేయడానికి ఉత్సాహం చూపించారు. వివిధ రాజకీయ పార్టీలు సర్పంచిగా నిలబడిన అభ్యర్థులు బయట ప్రాంతంలోని ఓటర్లను రప్పించగలిగారు. మహేశ్వరం కందుకూరులో ముగిసే సమయానికి ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛిన సంఘటన జరగకుండా కందుకూరు మహేశ్వరం సిబ్బంది గట్టి చర్యలు తీసుకున్నారు. జరుగుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పోలింగ్ తీరును పరిశీలించారు. మహేశ్వరం కందుకూరు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు ఎలాంటి అవార్చన సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు మధ్య ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ

**అక్షరకలం నల్గొండ**

ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ పిలుపునిచ్చారు. బుధవారంనల్లగొండ పట్టణం లోని పానగల్లు ఒకటి, రెండు వార్డులలో మహిళల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఐద్వా జాతీయ మహాసభల పై ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై హత్యలు, అత్యాచారాలు నేటికీ పెరిగి పోతూ ఉన్నాయి. ఎన్ని చట్టాలు వచ్చినా కూడా రోజురోజుకీ అగత్యాలు పెరుగుతున్నాయి. డ్రగ్స్, మద్యం మత్తులో ఈ నేరాలు జరుగుతున్నాయని ఆవేదన చెందారు. వీటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆరోపించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం కింద ఇస్తానని చెప్పారు. ఇప్పటికి కూడా ఇవ్వలేదు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం లాంటి ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పటివరకు ఇంప్లిమెంట్ చేయలేదు. ఆసరా పెన్షన్ 4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిరాని కానీ అమలు చేయకపోవడం వలన పెరిగిన నిత్యవసర సరుకుల భారాన్ని భరించలేక ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసినారు. మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు ఆర్థికంగా వెనకబడి పోతున్నారు. సరైన తిండి తినలేక గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురవుతున్నారు. నిత్యవసర. సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోపట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ, పట్టణ కమిటీ సభ్యురాలు బుజ్జమ్మ, విజయలక్ష్మి, మౌనిక, జ్యోతి పాల్గొన్నారు.



## ప్రాణం తీసిన అతివేగం



**నర్సంపేట( డిసెంబర్ 17 , అక్షర కలం )**




వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురజాల స్వగ్రామంలో మూడో విడత సాధారణ ఎన్నికల లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన అల్వాల అపర్ణ , భర్త దేవేందర్ బుధవారం ఉదయం 7 గంటలకు ఓటు వేసి వెళ్తుండగా ములుగు జిల్లా నర్సాపూర్ మూల వలపు వద్ద కారు అదుపు తప్పి చెట్టును డీ కొట్టి పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న అపర్ణ అక్కడికక్కడే మృతిచెందింది. భర్త దేవేందర్ భూపాల్ పల్లి జిల్లా సింగరేణిలో ఎంప్లాయ్ గా పనిచేస్తున్నాడు .అపర్ణ దేవేందర్ లకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అపర్ణ మరణంతో గురజాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మిట్టపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

### కౌంటింగ్ ప్రక్రియ జాప్యం నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేత

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:**



జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు పోలింగ్ ప్రక్రియ ముగిసినప్పటికీ, రెండు గంటలకు ప్రారంభం కావలసిన కౌంటింగ్ ప్రక్రియ అధికారులు కావాలని ఆలస్యం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కౌంటింగ్ ఆలస్యానికి తోడు బ్యాలెట్ బాక్స్ లు మార్చే ప్రయత్నం జరిగిందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోలింగ్ కేంద్రం వద్ద బైఠాయించి, నిరసన చేపట్టారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పరస్పరం పోటాపోటీగా నినాదాలు చేయడంతో ఏం జరుగుతుందన్న భయాందోళనలు స్థానిక ప్రజల్లో నెలకొంది. పరిస్థితి చేయి దాటకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రం పరిసరాలలో పోలీసులు భారీగా మో హరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పరిస్థితిని పర్యవేక్షించారు.

# ముగిసిన పంచాయితీ సమరం

### మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి

### మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం

### బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్

### 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం

### పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి

**హైదరాబాద్, అక్షరకలం**

తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక







## ఎల్లమ్మ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక్ డైరెక్టర్ చెంతకి.

టాలీవుడ్‌లో రెండు సంవత్సరాలుగా చర్చల్లో ఉన్న ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' మరోసారి వార్తల్లో నిలిచింది. 'బలగం' చిత్రంతో దర్శకుడిగా సూపర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. అయితే ప్రాజెక్ట్ ప్రకటించి దాదాపు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ పట్టాలెక్కలేదు. 'బలగం'తో పెద్ద విజయం సాధించిన తర్వాత వేణు రెండో సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చాలా మంది నిర్మాతలు అడ్వాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, వేణు మాత్రం తన గురువు దిల్ రాజు బ్యానర్‌లోనే ఈ సినిమా చేయాలని నిర్ణయించుకున్నారు. 'ఎల్లమ్మ' కథ సిద్ధమైనా హీరో మాత్రం ఇప్పటివరకు ఫిక్స్ కాలేదు. మొదట ఈ సినిమాను నానితో చేయాలని నిర్మాతలు అనుకున్నారు. కానీ ఇతర కమిట్మెంట్స్ కారణంగా నాని ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత నితిన్ పేరు వినిపించింది. ఓ దశలో అధికారిక ప్రకటన కూడా వచ్చింది. అయితే 'తమ్ముడు' ఫలితం ఆశించినంతగా రాకపోవడంతో, బడ్జెట్ ఇష్యూల కారణంగా నితిన్ కూడా ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు టాక్ వచ్చింది. తరువాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పేరు వినిపించింది, కానీ అది కూడా కేవలం రూమర్‌గానే మిగిలిపోయింది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాకు హీరోగా ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (%ఋూ%) ను తీసుకోవాలని ఆలోచిస్తున్నారట. వేణు యెల్దండి దర్శకత్వంలో, దిల్ రాజు నిర్మాణంలో డీఎస్పీ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.






## గోపిగాళ్ల గోవా ట్రిప్

అజిత్ మోహన్, రాజు శివరాత్రి, క్యాంప్ శశి, సాయికుమార్, పవన్ రమేశ్, మోనిక బుసం ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'గోపి గాళ్ల గోవా ట్రిప్'. రోహిత్, శశి దర్శకులు. రాస్తా ఫిల్మ్స్, ఔరా ఉలిస్ ఆర్ట్స్, అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్, అవంతి సినిమా సంస్థలన్నీ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకులు సాయిరాజేశ్, వెంకటేశ్ మహా, రూపక్ ముఖ్య అతిథులుగా హాజరై ట్రైలర్‌ని లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. ఇదొక రోడ్ ట్రావెల్ ఫిల్మ్ అనీ, అందర్నీ ఆకట్టుకుంటుందని దర్శకులు తెలిపారు. ఇంకా చిత్రబృందం అంతా మాట్లాడారు. ఈ చిత్రానికి సంగీతం: రవి

## ఈసారి అంచనా తప్పదు!


సినీ ప్రయాణాన్ని తాను పరిపూర్ణంగా ఆస్వాదిస్తున్నానని, జయపజయాల గురించి ఆలోచించకుండా నటిగా పరిణితి చెందడంపైనే దృష్టి పెట్టానని చెప్పింది పూజాహెగ్డే. దక్షిణాదిలో అగ్రనాయికగా పేరు తెచ్చుకున్న ఈ భామకు గత కొన్నేళ్లుగా వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో కెరీర్ కమ్‌బ్యాక్ సినిమా కోసం ఎదురుచూస్తున్నది. ప్రస్తుతం ఆమె చేతిలో జననాయగన్, కాంచన –4 వంటి భారీ ప్రాజెక్ట్‌లున్నాయి. ఇటీవలే పూజాహెగ్డే పుట్టినరోజుని జరుపుకుంది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌పై ధీమా వ్యక్తం చేసింది. కెరీర్ ఆరంభంలోనే పరాజయాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నానని, ఆ తర్వాత వరుస విజయాలతో స్టార్‌డమ్‌ను సంపాదించుకున్నానని చెప్పింది. 'ఒక్కోసారి మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా విజయాలు దక్కవు. అయితే ఫెయిల్యూర్స్‌కి నేనెప్పుడూ కుంగిపోను. ప్రస్తుతం చేస్తున్న సినిమాలపై గట్టి నమ్మకంతో ఉన్నాను. ఈసారి మాత్రం నా అంచనాలు తప్పవు.





## ట్రెండ్ సెట్ చెయ్..!

సుధీర్‌బాబు, సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకులు. భారతీయ పౌరాణిక ఇతివృత్తాల ఆధారంగా భారీ గ్రాఫిక్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నవంబర్ 7న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ముమ్మురం చేశారు. బుధవారం 'ట్రెండ్ సెట్ చెయ్' అనే గీతాన్ని విడుదల చేశారు. రీస్ అండ్ జైన్ కంపోజ్ చేసిన పాట యూత్‌ఫుల్ ఎనర్జీతో ఆకట్టుకుంది.శ్రీమణి తెలుగు, ఇంగ్లీష్ కలబోతగా ట్రెండీగా పాటను రాశారు. జితేందర్, రాజీవ్ రాజ్ ఆలపించారు.



## అన్నింటికంటే మనశ్శాంతి ముఖ్యం

హిట్లు, ఫ్లాపులు పట్టించుకోకుండా సినిమాలు చేసుకుంటూ పోతుంటారు బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్. ఎట్టిపరిస్థితుల్లో ఆయన నుంచి ఏడాదికి రెండుమూడు సినిమాలైతే కచ్చితంగా వస్తుంటాయి. ఆ విధంగా తన అభిమానులకు చేరువగా ఉంటారాయన. రీసెంట్‌గా ఓ సినిమా ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న అక్షయ్ తన సక్సెస్ సీక్రెట్‌ను వివరించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ మాటలు వైరల్‌గా మారియి. 'పని చేయడం మాత్రమే మన చేతిలో ఉంటుంది. ఫలితం మన చేతిలో ఉండదు. ఇది నేను ప్రగాఢంగా నమ్ముతా. నా సినిమాల జయాపజయాల గురించి అస్సలు ఆలోచించను. ఫలితం ఏదైనా పట్టించుకోను. లైఫ్‌లో డబ్బు, ఫేమ్ వీటన్నింటికంటే మించింది మనశ్శాంతి. విజయాన్నీ, డబ్బునీ తలకెక్కించుకుంటే మనశ్శాంతి లోపిస్తుంది. మనసు ప్రశాంతంగా లేనప్పుడు ఎంత సంపాదించినా, ఎన్ని విజయాలను సాధించినా వాటికి అర్థం ఉండదు.' అని చెప్పుకొచ్చారు అక్షయ్‌కుమార్. డబ్బు ప్రాధాన్యతను మీ అమ్మాయికి నేర్పిస్తారా? అని అడగ్గా.. 'అది నేర్పాల్సిన పనిలేదు.

## ఆత్మకూరు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

### సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



**ఆత్మకూర్ అక్షర కలం యాదాద్రి భువనగిరి జిల్లా**

ఆత్మకూరు (ఎం) గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు (ఎం) గ్రామ బీజేపీ పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ 148 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు. ఈ సందర్బంగా బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ నన్ను ఓట్లు వేసి సర్పంచ్ గా గెలిపించిన ఆత్మకూరు మండల ప్రజలకు బిఆర్ఎస్ బీజేపీ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తా అన్నారు.

## నేడు ఏఐసిసి, పీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం

### బిజేపి కార్యాలయం ముందు ధర్నా

### డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య


**యాదాద్రిభువనగిరి అక్షరకలం**

ఏఐసీసీ పిసిసి పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ గాంధీ లను వేధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పై ఈడీ కేసులను కోర్టులు తప్పు పట్టాయన్నారు. దేశంలోబీజేపీ చేసిన అరాచకాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలిపే ఒకరోజు నిరసన కార్యక్రమాలకు గ్రామ,మండల, మున్సిపాలిటీ, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలింగ్ కేంద్ర్రాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:**

మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రారంభమైన నేపథ్యంలో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసులు అమలు చేస్తున్న నిఘా చర్యలు, ఓటర్ల రాకపోకల పరిస్థితిపై వివరంగా సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట అదనపు బందోబస్తు, మోహరింపు చేయాలనీ సూచించారు. ప్రజలు నిర్భయంగా, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ పెద్దన్న, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేడు బీజేపీ కార్యాలయం ముట్టడి

### డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత

**అక్షరకలం నల్గొండ**

ఏఐసీసీ, పిసిసి పిలుపుమేరకు నేడు ఉదయం 10:30 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ గాంధీ వేధింపులకు గురి చేస్తున్నారని అందుకు నిరసనగా ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలోని అన్ని మండలల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టీ సెల్, మహిళా కాంగ్రెస్, ఐఎన్టియుసి, డాక్టర్ సెల్, అడ్వకేట్ సెల్,సర్పంచులు, వార్డు మెంబర్, మాజీ కౌన్సిలర్, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, వివిధ హోదాలో ప్రస్తుతం ఉన్న నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో కార్యాలయం నుండి ర్యాలీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన "పంచాయతీ పోరు "





### మూడవ దశలో 703 సర్పంచ్, 5711 వార్డు స్థానాలకు ఎన్నికలు

### క్యూలైన్లో ఉన్నవారికి అవకాశం కల్పించిన అధికారులు

### భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్లు, అధికారులు







### నల్లగొండ జిల్లాలో 88.72, సూర్యాపేట జిల్లా లో 89.25, యాదాద్రి భువనగిరి జిల్లాలో 85.94 శాతం పోలింగ్ నమోదు

**అక్షరకలం ప్రతినిధి నల్గొండ**

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన చివరిదశ పంచాయతీ ఎన్నికల పోరు ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కొనసాగింది. మొత్తం మూడు దశల్లో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఎన్నికలను నిర్వహించింది. డిసెంబర్ 11న ఫస్ట్ ఫేజ్, డిసెంబర్ 14న సెకండ్ ఫేజ్, డిసెంబర్ 17న థర్డ్ ఫేజ్ పోలింగ్ జరిగింది. కాగాఉమ్మడి నల్లగొండ జిల్లాలో పరిధిలోని చివరి దశలో 22 మండలాలలోని 703 సర్పంచ్, 5711 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. నల్లగొండ జిల్లాలోని తొమ్మిది మండలాలకు సంబంధించి 88.72 శాతం పోలింగ్ నమోదు కాగా సూర్యాపేట జిల్లాలోని ఏడు మండలాల పరిధిలో 89.25 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మండలాలకు సంబంధించి 85.94 శాతం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. కాగాసూర్యాపేట జిల్లాలో 89.25 శాతం అత్యధికంగా పోలింగ్ నమోదు కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యల్పంగా 85.94 పోలింగు నమోదయింది. అయితే ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచ్, వార్డు పదవులకు సంబంధించిన కౌంటింగ్ ప్రారంభమయింది. పోలింగ్ సమయం ముగిసినా చాలా చోట్ల ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరారు. దీంతో పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి మధ్యాహ్నం 1 గంటల లోపు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల సంఘం అధికారులు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

**పోలింగ్ కేంద్రాల సందర్శన....**

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, తాటికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కోసం చేసిన ఏర్పాట్లు, బ్యారికేడింగ్, ఓటింగ్ కంపార్ట్మెంట్లు, హెల్ప్ డెస్క్,ఫస్ట్ ఎయిడ్,తదితర ఏర్పాట్లు పరిశీలించి అప్పటివరకు పోలైన ఓట్లు,పోలింగ్ శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కావాలని, సాయంత్రం 5 లేదా 6 గంటల లోపు అన్నిచోట్ల కౌంటింగ్ పూర్తి చేసి ఫలితాలను ప్రకటించాలని డిపిఓ ను ఆదేశించారు. ఫలితాల ప్రకటనలో జాప్యం చేయవద్దని ఆర్ఓ లకు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు.కౌంటింగ్ కేంద్రంలోకి ఎన్నికల విధులు నిర్వహించే వారు తప్ప ఇతరులెవ్వరిని అనుమతించవద్దని చెప్పారు.కౌంటింగ్, ఫలితాల వెల్లడి,అవసరమైతే రీకౌంటింగ్ నిర్ణయం పూర్తిగా స్టేజ్ 2 ఆర్ఓ దేనని అన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే పోలీస్ లకు తెలియజేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సి సి టి వి ల పర్యవేక్షణలో చేయాలన్నారు. కౌంటింగ్ సరళిని తనతో పాటు,జిల్లా ఎన్నికల పరిశీలకులు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ప్రతి ఓటర్ రెండు ఓట్లు బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారా లేదా అని తప్ప కుండా పరిశీలించాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం వీడియో రికార్డింగ్ లో చేయాలని, బ్యాలెట్ పేపర్ లు కౌంటింగ్ సిబ్బంది తప్ప ఎవరు ముట్టుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

**బందో బస్తు పరిశీలన....**

సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన చందంపేట మండలం కోరుట్ల గ్రామం పోలింగ్ కేంద్రాన్ని జోన్ 6 డి.ఐ.జి యల్.ఎస్ చౌహన్ ఐపీఎస్ తో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ బందోబస్తును పర్యవేక్షించారు. సమస్యత్మాక పోలింగ్ కేంద్రాల పరిసరాలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అదనపు బలగాలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

**సూర్యాపేట జిల్లాలో అత్యధికం....**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 22 మండలాలలో బుధవారం నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో 89.25 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 85.94 శాతం పోలింగ్ నమోదయింది. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ డివిజన్ పరిధిలోని చందంపేట మండలంలో 88.11శాతం, చింతపల్లి 90.0, దేవరకొండ 88.47, గుడిపల్లి 89.92, గుండ్లపల్లి 86.93, గుర్రంపోడు 91.03, కొండమల్లేపల్లి 85.12, నేరేడుకు 91.49, పెద్దఅడిశర్ల పల్లి 87.98 శాతం, 9 మండలాలలో మొత్తం 88.72 శాతం పోలింగ్ నమోదయింది. సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెం లో 90.99, గరిడేపల్లి 88.84, హుజూర్నగర్ 90.78, మట్టంపల్లి 89.91, మేళ్లచెరువు 86.59, నేరేడుచర్ల 88.10, పాలకీడు 90.27 శాతం, 7 మండలాల పరిధిలో మొత్తంగా 89.25 శాతం పోలింగ్ నమోదయింది. ఇకయాదాద్రి భువనగిరి జిల్లాలోని అడ్డగూడూరు 90.94, చౌటుప్పల్ 82.81, గూండాల 89.0, మోటకొండూరు 91.08, మోత్కూరు 85.06, నారాయణపురం 81.44 శాతం, 6 మండలాల పరిధిలో మొత్తంగా 85.94 శాతం పోలింగ్ నమోదయింది.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ సందర్శించిన మల్టీజోన్...ఎ ఐజి

**పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష**

**సిపి నూతన గృహ నిర్మాణ పనుల పరిశీలన**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:**

రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను బుధవారం మల్టీజోన్?1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. పోలీస్ కమిషనర్ రేట్ చేరుకున్న ఐజి ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్ప గుచ్చం అందించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్‌డ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి, సీపీ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత, సాధారణ పోలింగ్ ప్రక్రియ, ఫలితాల వివరాలు, కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణ కోసం చేపట్టుతున్న ముందస్తు చర్యలపై, తదితర అంశాలపై సీపీ తో చర్చించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, శాంతి భద్రత పరిరక్షణలో ఎటువంటి రాజీపడకూడదని, నేరాల నివారణకు ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో సమన్వయం, గ్రామలను సందర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ, నిఘా బలోపేతం చేయాలన్నారు. అనంతరం కమిషనరేట్ పరిధిలో నిర్మాణం దశ లో ఉన్న పోలీస్ కమిషనర్ నివాస గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలు తెలుసుకొన్నారు. పనుల నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.



## మందమర్రి ఏరియాను సందర్శించిన (కార్పొరేట్) చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్



**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్17 అక్షర కలం ప్రతినిధి:-**

పర్యటనలో భాగంగా మందమర్రి ఏరియాను సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కార్పొరేట్ పి. బాలరాజు, వారికి జి.ఎం ఎన్. రాధాకృష్ణ బుధవారం మొక్కను అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి మందమర్రి ఏరియాను సందర్శించారని, ఈ సందర్భంగా మందమర్రి ఏరియా స్తితి గతులను జి.ఎం ఎన్. రాధాకృష్ణ వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం లలితేంద్రప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని ఆత్మహత్య:

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,17**



)ధన్వాడ : ధన్వాడ మండల కేంద్రానికి చెందిన చెన్నవోని కేశవులు హైదరాబాదులో పెయింటింగ్ పని చేస్తూ జీవించేవాడు, గత కొంతకాలంగా తాగుడుకు బానిసై భార్యతో గొడవ పడి హైదరాబాద్ నుంచి రెండు నెలల క్రితం ధన్వాడకు వచ్చి ఒక్కడే ఒంటరిగా ఉంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం కుటుంబ కలహాల వల్ల మద్యం మత్తులో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని అతని తమ్ముడు సత్తయ్య తెలిపినారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.

## "ఎర్రబోడు" ఉపసర్పంచి పదవి పైనే ఉత్కంఠ!

### కడియాల రమకే ఉపసర్పంచి పదవి..? .

### వైరా ఎమ్మెల్యే రాందాస్ హామీతో మరింత ఆసక్తి

### కష్టపడేవారికి అధికారం ఇవ్వకుంటే ఊరుకోం: "కడియాల సుధాకర్"

**అక్షర కలం/ కారేపల్లి:కారేపల్లి:**



మండలంలోని ఎర్రబోడు గ్రామంలో మూడో విడత ఎన్నికల ఫలితాలు వెల్లడించిన నేపథ్యంలో సర్పంచి పదవికి గాను అధికార పార్టీ అభ్యర్థినీ ఈసాల అలివేలు విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 7వార్డులు గెలవగా.. బీ ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థులు సీపీఎం ఒక వార్డులో విజయం సాధించారు. ఇదిలా ఉండగా ఇక ఉపసర్పంచి పదవి పై ఉత్కంఠ నెలకొంది. నూతన పంచాయతీ చట్టం ప్రకారం సర్పంచి పదవితో పాటు ఉపసర్పంచి పదవికి ప్రాధాన్యత నెలకొంది. ఈ క్రమంలో ఎర్రబోడు ఉపసర్పంచి పదవి కోసం ఆసక్తికరంగా మారింది. ఎనిమిది వార్డులకు గాను 6వార్డులు అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు గెలవగా.. ఒక వార్డు సీపీఎం గెలుపొందగా, ఒక వార్డు ఏకగ్రీవం అయింది.ఈ క్రమంలో 7వ వార్డు ఏకగ్రీవం అయిన అభ్యర్థికి ఉపసర్పంచి అనే హామీ ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఉపసర్పంచి పదవి కడియాల సుధాకర్ సతీమణి కడియాల రమకు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో ఉపసర్పంచి పదవి మరింత ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా ఉపసర్పంచి పదవి భవితవ్యం తేలాలంటే మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే...

## జిల్లాలోని గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:**

జిల్లాలోని గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఇందారం వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరాతీశారు. పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, మహిళ ఇన్స్పెక్టర్ కె నరేష్ కుమార్, ఆర్ఐ దామోదర్, సంపత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతకాలం విజయోత్సవ ర్యాలీలు నిషేధం





### మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్

### ప్రశాంత వాతావరణంలో మూడో విడత పోలింగ్

### పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలించిన డీసీపీ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతకాలం విజయోత్సవ ర్యాలీలకు నిషేధమని మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ తెలిపారు. జిల్లాలోని జైపూర్, భీమారం, చెన్నూరు, కోటపల్లి, మందమర్రి మండలాలలోని పలు పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను డీసీపీ ఏ భాస్కర్ పరిశీలించారు. మూడవ విడత ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు జిల్లాలో భద్రతా చర్యలను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, భీమారం, ఇందారం, జైపూర్, చెన్నూరు, కోటపల్లి లలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ భాస్కర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి పై బందోబస్త్ పై అప్రమత్తంగా ఉండాలని ఏలాంటి ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పోలీస్ అధికారులతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అంతరాయం లేకుండా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమల్లోనే కొనసాగుతుందని, మూడు దశల పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏ విధమైన విజయోత్సవాలు, ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండడానికి ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ నాయకులు సహకారం అందించాలని కోరారు.

# ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలి

### తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 17,(అక్షర కలం)**







గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుజరగకుండా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.బుధవారం రంగారెడ్డి జిల్లాలో మూడవ విడుతలో 7 మండలాలో ఎన్నికలునిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మహేశ్వరం మండలంలోని తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటి కప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ సంబంధిత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలనిప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లుకు తావ్వివకుండా సజావుగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్నవారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటిగంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవ్వరిని అనుమతించకూడదనీ, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని,కౌంటింగ్ ప్రక్రియలో చిన్న తప్పిదాలకు తావ్వివకుండా ప్రశాంతగా కౌంటింగ్‌చేపట్టాలని కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు.

# ఐ ఎఫ్ టి యు జాతీయ జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయండి

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 17 అక్షర కలం ప్రతినిధి:**

-మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణంలో బుధవారం జరిగిన యూనియన్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..బీహార్ రాష్ట్రంలో నీ కేహల్గామ్ పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 21, 22 వ తేదీలలో ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాల లో దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ రాష్ట్ర కమిటీలు, ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని, గత జాతీయ మహాసభల లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసిన పద్ధతిని చర్చించి కొత్త తీర్మానాలను ప్రవేశపెట్టాల్సిన ఉంటుందని, గతంలో తిరుపతి కేంద్రంగా జరిగిన ఐ ఎఫ్ టి యు జాతీయ మహాసభల లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి కార్మికుల పని భద్రత, చట్టాల అమలు కోసం, వేతనాల పెంపుదల అంశాలలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించడం కొంతమేరకు విజయాలు సాధించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నూతన కోడ్స్ ను తీసుకురావడం వల్ల హక్కులు కార్మికులు హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని, దేశంలో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడం లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించడం లేదని, దేశంలోని నవరత్న, మినీరత్న, మహారత్న బిరుదులు పొంది. ఈ దేశానికి లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూర్చి పెట్టే పరిశ్రమలను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా కార్పొరేట్ సంస్థలు ఆధాని, అంబానీ ల కు అమ్మడం కొరకు ప్రయత్నిస్తున్నారని, కోల్ ఇండియాలో కూడా దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను బొగ్గు బ్లాక్ లను వేలం వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 130 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కను మరుగయ్యే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రంలోని కహల్గాం లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జాతీయ జనరల్ కౌన్సిల్ జరగబోతుంది. ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాలలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేయకుండా, కొత్త పరిశ్రమలను నెలకొల్పే విధంగా ఉద్యమాలు చేయడం, బ్రిటిష్ కాలం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవడం కొరకు, రాష్ట్రంలో దేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ జాతీయ మహాసభల్లో డిమాండ్స్ పైన తీర్మానాలు ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు గజ్జి మల్లేష్, సునర్ కార్ శేఖర్, ముత్యాల వెంకటేష్, అప్పారావు, కొండపల్లి శివ నరసయ్య, నాగరాజు మల్లయ్య, నీలప్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# వెబ్ కాస్టింగ్ ద్వారా ఓట్ల లెక్కింపు పరిశీలన

అక్షరకలం నల్గొండ



మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా బుధవారం దేవరకొండ డివిజన్లో నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కోర్ర లక్ష్మీ, జోన్ 6 డిఐజి, ఎల్. ఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు



దేవరకొండ సమీపంలోని రోడ్లు, భవనాల అతిథి గృహం లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు.వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆర్వోలకు, కౌంటింగ్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా సమస్యత్మక కౌంటింగ్ కెనాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి డి ఐ జి, జిల్లా ఎస్పీ లు ప్రత్యక్షంగా ఆయా కేంద్రాలకు వెళ్లి ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,దేవరకొండ ఆర్డిఓ రమణా రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు వీరి వెంట ఉన్నారు.

## దేశ భద్రతకు శాంతి బిల్లు ప్రమాదం..పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:

అణుశక్తి రంగంలో ప్రైవేట్ సంస్థలకు బాధ్యతలు అప్పగించేలా తీసుకొచ్చిన శాంతి బిల్లు దేశ భద్రత, ప్రజల భద్రతకు ప్రమాదమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్‌లో తీవ్రంగా విమర్శించారు. బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, శాంతి బిల్లు అనే పేరు బిల్లు ప్రవేశ పెట్టారు గానీ, దేశానికి ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని, సరఫరాదారులపై బాధ్యత తొలగిస్తే ప్రజల ప్రాణాలకు ఎవరు గ్యారంటీ ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో ఉగ్రవాద దాడులు, నిరుద్యోగం, రూపాయి విలువ పతనం, ఇండిగో వంటి కార్పొరేట్ సంక్షోభాలపై ప్రభుత్వం జవాబుదారీతనం చూపడం లేదని విమర్శించారు. గత 11 ఏళ్లుగా ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు సమాధానం ఇవ్వలేదని అన్నారు. ఫ్రాన్స్, రష్యా, చైనా, దక్షిణ కొరియా వంటి దేశాల్లో అణుశక్తి పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉందని గుర్తు చేస్తూ, భారత్‌లో ఈ కీలక రంగాన్ని ప్రైవేట్ వారి చేతుల్లో పెట్టడం ప్రమాదకరమని స్పష్టం చేశారు. ప్రమాదం ఉద్దేశాన్ని చూడదని, అది ప్రైవేట్ ప్లాంటా, ప్రభుత్వ ప్లాంటా అన్న తేడా లేకుండా భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. బాధ్యత చట్టాన్ని బలహీనపరచడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే అని హెచ్చరించారు. అదానీ గ్రూప్ అణుశక్తి రంగంలో ఆసక్తి చూపిన వెంటనే ఈ బిల్లు రావడం యాదృచ్ఛికమా అని ప్రశ్నించిన ఎంపీ, గత పదేళ్ల తప్పిదాల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రైవేటీకరణ అణుశక్తి రంగంలో ప్రపంచవ్యాప్తంగా విఫలమైందని తెలిపారు. ఈ బిల్లును పునఃపరిశీలించి ప్రైవేట్ సంస్థలు, సరఫరాదారులపై కఠిన బాధ్యతలు విధించాలని డిమాండ్ చేశారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్



అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 17

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలోని మంగపేట దమ్మపేట ,పట్వారి గూడెం ,వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది .రికార్డులను పరిశీలించడం జరిగినది ఎల్సిడిసి కుష్టు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగ రేపటి నుండిజరుగుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలియజేశారు. ఆరోగ్య కేంద్రాలలో ఉన్న రక్త పరీక్ష కేంద్రాలను మరియు మందుల నిల్వ మరియు




నిర్వహణ గురించి పరిశీలించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డి పీ ఎం ఓ మోహన్ మరియుమరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 3వ విడత ఎన్నికల ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:





రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూరు, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను, 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా, 98 స్థానాలకు, 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను, 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం, సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా, 711 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో 1 లక్ష 6 వేల 889 మంది ఓటర్లు ఉండగా, 87.78 శాతంతో 93 వేల 822 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 18వ తేదీన ఉదయం 10 గంటల వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఎన్నికలలో గెలుపొందిన వారు విజయోత్సవ వేడుకలు నిర్వహించకూడదని తెలిపారు. గ్రామపంచాయతీ నూతన కార్యవర్గం సమన్వయంతో గ్రామీణ స్థాయి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా 3వ విడతలలో పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీతో పాటు మానవత్వం చాటిన పోలీసులు



మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 17 అక్షర కలం ప్రతినిధి:-

ఎన్నికల్లో మానవత్వం చాటిన పోలీసులు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులు నడవడానికి ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన పోలీసులు వెంటనే సహాయం చేశారు. మందమర్రి మండలం అందుగులపేట పాఠశాల లో ఏ ఎస్ ఐ మల్లేష్, తుర్కపల్లి గ్రామం లో జే. విశ్వనాథ్, సిర్స లో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ నీతిన్ వీల్‌చెయిర్, స్ట్రెచర్, భుజాన ఎక్కించి బుధవారం పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లి వృద్ధులు తమ ఓటు హక్కును వేయడానికి సహాయపడ్డారు. పోలీసులు డ్యూటీతో పాటు మానవత్వాన్ని కూడా పాటించడం ఎంతో అభినందనీయమని అధికారులు తెలిపారు.

## ఎర్రబోడులో కాంగ్రెస్ అభ్యర్థి ఈసాల అలివేలు విజయం..



అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామ సర్పంచ్ గా బుధవారం జరిగిన ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఎర్రబోడు గ్రామ ప్రజల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని సర్పంచ్ గా గెలిచిన ఈసాల అలివేలు అన్నారు. తనపై నమ్మకంతో సర్పంచ్ గా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ఎర్రబోడు గ్రామ ప్రజలందరి పేరు ప్రతిష్టలు పెరిగేలా కష్టపడి పని చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రబోడు గ్రామ సర్పంచ్ గా గెలిచిన ఈసాల అలివేలు నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, నర్సింగ్ శ్రీనివాస్ కడియాల సుధాకర్ దమ్మాలపాటి కిషన్ రావు దమ్మాలపాటి ప్రసాద్ దమ్మాలపాటి సీతయ్య అడప పుల్లారావు గాదె ఉపేందర్ దుపెల్లి శ్రీను తదితర నాయకులు ఎర్రబోడు గ్రామ ప్రజలందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ గా చల్లారి వెంకటేశ్వరరావు (కాంగ్రెస్)ఘన విజయం

మద్దతు ఇచ్చిన టిడిపి పార్టీ కి,గెలిపించిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు-

అక్షర కలం/ సత్తుపల్లి



సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ గా బుధవారం జరిగిన ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన కాకర్లపల్లి గ్రామ సోదర సోదరీమణులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని సర్పంచ్ గా గెలిచిన చల్లారి వెంకటేశ్వరరావు అన్నారు. తనపై నమ్మకంతో సర్పంచ్ గా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ కి, మద్దతు ఇచ్చిన తెలుగు దేశం పార్టీ కి,ఎమ్మెల్యే మట్టా దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.గెలిపించి సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరి పేరు ప్రతిష్టలు పెరిగేలా కష్టపడి పని చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన చల్లారి వెంకటేశ్వరరావుకు గ్రామ పెద్దలు, కాకర్లపల్లి గ్రామ ప్రజలు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు పక్రియ...

సమస్యాత్మక గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

జిల్లాలో జరుగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పెనుబల్లి మండలం చింతగూడెం, ఏరుగట్ల, లంకపల్లి,కల్లూరు మండలం ఎర్రబోయినపల్లిగ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఎన్నికల బందోబస్త్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు పక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

## డంపింగ్ యార్డ్ తీసివేయాలంటూ ధర్నా

డంపింగ్ యార్డ్ సమస్య ఫోన్ ద్వారా

కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్తులు

అక్షర కలం : చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు అయిన శివనేనిగూడెం లో గల డంపింగ్ యార్డ్ ను వెంటనే అక్కడి నుండి తీసివేయాలనీ డిమాండ్ చేస్తూ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రోజున ధర్నా నిర్వహించారు. డంపింగ్ యార్డ్ కు చెత్తను తరలిస్తున్న ట్రాక్టర్లను , వాహనాలను డంపింగ్ యార్డ్ కు రాకుండా బిజెపి నాయకులు అడ్డుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తమ గ్రామానికి సమీపంలో ఉండడంవల్ల చెత్త తగలబడి దాని ద్వారా వచ్చే దుర్వాసన, పోగా, దుమ్ము, బూడిది గ్రామస్తులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, చిన్నారులు, వృద్ధులు శ్వాసకోస సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. ఎన్నో మార్లు డంపింగ్ యార్డ్ ను తొలగించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, డంపింగ్ యార్డ్ ను తొలగించేంతవరకు తాము పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా తనకు సంబంధం లేదని రెవిన్యూ అధికారులను అడగాలని చెప్పడంతో కలెక్టర్ దృష్టికి ఫోన్లో తీసుకువెళ్లడం జరిగిందని, ఆమె వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్, సీనియర్ నాయకులు కన్నెబోయిన మహలింగం, రుద్రవరం లింగస్వామి, దామనూరి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రవరం దశరథ, కన్నెబోయిన శ్రీధర్, గుండాల ఉపేందర్, రుద్రవరం వంశీ, రుద్రవరం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..


# ధరల నివేదిక కేంద్రాల (పీఆర్సీఎస్) లక్ష్యాలేంటి..?

**అమలులో లోపాలు, కేంద్రం ప్రణాళిక తెలపండి..?**

**లోక్ సభలో కోరిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**

**లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర సహాయ మంత్రి వర్మ**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం: దేశవ్యాప్తంగా నిత్యావసరాల ధరల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ధరల రిపోర్టింగ్ సెంటర్ల (పీఆర్సీఎస్) పనితీరుపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీనికి కేంద్ర వినియోగదారులు, ఆహార, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి బీఎల్.వర్మ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

**35 నిత్యావసర వస్తువుల రోజువారీ ధరల సేకరణ..**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల ద్వారా 38 నిత్యావసర ఆహార వస్తువుల రోజువారీ ధరలను సేకరిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఈ సమాచారాన్ని ధరల పర్యవేక్షణ విభాగం విశ్లేషించి, అవసరమైన విధాన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బఫర్ నిల్వల విడుదల, దిగుమతి%-%ఎగుమతి విధానాల్లో మార్పుల ద్వారా ధరల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**లక్ష్యాల అమలు దిశగానే..**

ప్రైస్ రిపోర్టింగ్ సెంటర్ల ఏర్పాటు లక్ష్యాలు నిర్దేశించిన విధంగానే అమలవుతున్నాయని కేంద్రం స్పష్టం చేసింది. రోజువారీ ధరల నివేదికల ఆధారంగా తీసుకుంటున్న చర్యల వల్ల లక్ష్య సాధనలో ఎలాంటి లోపాలు లేవని మంత్రి వివరించారు.

# గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

- కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన. అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ... గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు.

# పసుపుల గ్రామంలో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం:

**పస్పుల గ్రామ సర్పంచ్ నర్మదా, రవి గౌడ్...**

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 17, )**

నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని పస్పుల గ్రామంలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేస్తామని పస్పుల గ్రామ సర్పంచ్ నర్మద రవి గౌడ్ అన్నారు. బుధవారం మరికల్ మండల పరిధిలోని పస్పుల గ్రామానికి వెళ్లే రహదారిలో (బీటీ రోడ్డు), గుంతలు పడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించి , సర్పంచ్ గా ఎన్నికైన నాలుగవ రోజే మరమ్మత్తులను గ్రామ సర్పంచ్ నర్మద రవి గౌడ్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. సర్పంచ్ గా గెలిచిన వెంటనే ప్రజా సమస్యలపై స్పందించిన వారికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పస్పుల గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను



దశరవారీగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలోని డ్రైనేజీలు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పింఛన్లు , ఇందిరమ్మ ఇండ్లు , గ్రామంలో ఉన్న నిరుపేదలను గుర్తించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పసుపుల గ్రామ ఉపసర్పంచ్ మహేష్, బాలరాజు గౌడ్ ,నారాయణ, రాజు ,చెన్నయ్య, తుకారం ,విజయ్ రాజు ,ఎం .రాజు, నరేందర్ గౌడ్ ,భానుచందర్, యుగేందర్, రవి గౌడ్, పెద్ద నర్సింలు ,బాబురావు ,ఆనంద్, జోగురాజు, సతీష్ ,గణేష్ ,నరేష్ తదితరులు, యువకులు , పాల్గొన్నారు.

# బీహార్ లో ఐఎఫ్టియు జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి. జె. సీతారామయ్య,కే.సారంగపాణి

**ఇల్లందు / అక్షర కలం.**



భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 20,21లలో బిహార్ రాష్ట్రంలో కేహల్గాం లో జరుగుతున్నాయని ఈ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య పిలుపు నిచ్చారు.ఇఫ్ట జిల్లా అధ్యక్షులు కే.సారంగపాణి అధ్యక్షతన ఇల్లందు ఇఫ్టు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని 1886 నుండి అమలు జరుగుతున్న 8 గంటల పని దినాన్ని కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం 12 గంటలుగా మార్చటానికి పూనుకోవటం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తుందని అన్నారు.జాతీయ కౌన్సిల్ సమావేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు,కార్మికుల హక్కుల రక్షణ కోసం చర్చించడం జరుగుతుందని తదుపరి దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమ నిర్మాణానికి రూపకల్పన చేయబడుతుందని ఆయన తెలిపారు.బీహార్ రాష్ట్రంలో రెండు రోజులపాటు జరుగుతున్న సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎండి.రాసుద్దీన్,ఎన్.సంజీవ్,తోడేటి నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు,కొండపల్లి శ్రీనివాస్, కొప్పుల శ్రీనివాస్,ఆదర్ల అంజయ్య,బి. వెంకటమ్మ,డి.మోహన్ రావు, రామిశెట్టి నరసింహారావు, పందిర్లపల్లి వీరన్న, యాసారపు వెంక తదితరులు పాల్గొన్నారు.

# - ఎన్నికల సరళి, బందోబస్తు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**... ఎన్నికల కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి.**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,17)**




నారాయణపేట జిల్లాలోని చివరివిడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మక్తల్, ఉట్కూర్, మాగనూర్ కృష్ణ నర్వ మండలాలలో ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన



ఉట్కూర్, మల్లె పల్లి, చినపొర్ల,కచ్వర్, జక్లేర్, మంతన్ గోడ్, కాట్రేవుపల్లి, భూత్పూర్ తదితర పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం సర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని తెలిపారు. అలాగే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతి%-%భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. ఐదు మండలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి అని కౌంటింగ్ సమయం లో అత్యంత అప్రమత్తంగా ఉండి కట్టుదితమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలింగ్ కౌంటింగ్ సమయంలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వుల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలి..డిటిఎఫ్

**అక్షరకలం నల్గొండ**

గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. వెంకటేశం, పి. వెంకులు కోరారు. స్టేజ్ 1, స్టేజ్ 2 అధికారులుగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారం పైగా విధులు నిర్వహించిన వారికి ఏక మొత్తం అనే పేరున పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రెమ్యూనరేషన్ ఇవ్వడం సరికాదని అదేవిధంగా పివో జెడ్ ఓపిఒ, లుగా సుదూర ప్రాంతాల నుంచి వెళ్లి ఎంతో బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారమే రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరారు.

# టేకులసోమరం గ్రామ సర్పంచ్ గా పడమటి మమత నరేందర్ రెడ్డి

**వలిగొండ అక్షరకలం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని టేకులసోమరం గ్రామం బిఆర్ఎస్ పార్టీ సర్పంచిగా గెలుపొందిన పడమటి మమత నరేందర్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో గెలిపించినందుకు నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ నెల 22 న సర్పంచ్, వార్డు సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు**

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

ఈ నెల 22న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలిసిందిగా ఆదేశించినట్లు తెలిపారు.

# జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**92.56 శాతం పోలింగ్ నమోదు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు**

**యాదాద్రిభువనగిరి అక్షరకలం**

2 వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో..జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లాలోని మండలంలో జరిగిన మూడవ విడుత ఎన్నికల సందర్భంగా...92.56 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు.జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మూడవ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి, రెండవ, మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు కానీ ఎవ్వరు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు జరుపుకోవద్దని, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు పూర్తి అయినా కూడా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జారీ చేసే వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



# రెండోసారి విజయ దుందుభి మోగించిన బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి.

**బాలాజీ నగర్ లో అత్యధిక వార్డు సభ్యులను గెలిచిన కాంగ్రెస్ పార్టీ.**

**ఇల్లందు / అక్షర కలం.**

ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆశీస్సులతో రెండోసారి కాంగ్రెస్ పార్టీ బాలాజీ నగర్ గ్రామపంచాయతీ అభ్యర్థినిగా పోటీ చేసిన పాయం స్వాతి 160 పైచిలుకు మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. ఈ గ్రామపంచాయతీలో 12 వార్డులకు గాను ఐదు వార్డులను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవగాఏడు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. దీంతో ఉప సర్పంచ్ పదవి సైతం కాంగ్రెస్ పార్టీ నే గెలిచే అవకాశాలు 100కు 100% ఉన్నాయి. బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఇన్చార్జిగ వ్యవహరించిన చిల్లా శ్రీనివాస్ బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ను గెలిపించుకొని శాసనసభ్యులు కోరం కనకయ్యకు బహుమతిగా అందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సంజయ్ నగర్ 8వ వార్డు మెంబర్ గా నూతనంగా పోటీచేసిన కట్టోజు ఈశ్వరమ్మ గెలిచి అందరిని ఆశ్చర్యపరచింది. బాలాజీ నగర్ లో సుమారు 2,596 పైచిలుకు ఓటర్లు ఉండగా 1450 మంది మాత్రమే తమ ఓటును వినియోగించుకున్నారు.160 ఓట్ల మెజార్టీతో రెండోసారి పాయం స్వాతి బాలాజీ నగర్ సర్పంచ్ గా గెలవడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఈ వార్డు బాధ్యతను సైతం చూసిన గడ్డం శ్రీనివాస్, కట్టోజు ఈశ్వరమ్మ, చిల్ల శ్రీనివాస్ తదితరులను వార్డు పెద్దలు అభినందించారు.



# పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17:**

పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. బుధవారం జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన పెన్షనర్లు నేడు అనేక ఆర్థిక, వైద్య, సామాజిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ అనేది దయ కాదని, ఉద్యోగి సంపాదించిన హక్కు అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాలు పెన్షనర్ల సంక్షేమానికి చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



పెన్షన్లను ప్రతి నెల నిర్దిష్ట తేదీన చెల్లించడం, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల మాదిరిగానే పెన్షనర్లకు కూడా (డీఏ )పెంపు, బకాయిలు చెల్లించాలని, ప్రతి పే రెవిజన్ (పిఆర్సి) లో పెన్షన్ రివిజన్ తప్పనిసరి చేయాలని అన్నారు. కనీస పెన్షన్‌ను పెంచి, జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించాలన్నారు. పెన్షనర్లకు ఉచిత క్యాష్‌లెస్ వైద్య సేవలు, ఆరోగ్య బీమా పథకాలను బలోపేతం చేయాలని తెలిపారు. కుటుంబ పెన్షన్ మంజూరులో సరళమైన విధానాలు అమలు చేయాలని, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పెన్షనర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజన్లుగా పెన్షనర్లకు రవాణా, విద్యుత్, నీటి బిల్లుల్లో రాయితీలు కల్పించాలని, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెన్షనర్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పెన్షనర్ల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సమాజానికి మంచిది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన విధాన నిర్ణయాలు తీసుకోవాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం తరుపున ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# హనుమాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా తిరుపతిరెడ్డి - ఘనంగా సన్మానం....

**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 17,)**



నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గల హనుమాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా తిరుపతిరెడ్డి, 116 ఓట్లతో గెలుపొందడం జరిగింది. ఉపసర్పంచ్ గా సఖి భాయ్ ఎంపికయ్యారు. వార్డు సభ్యులు మొనప్ప, కవిత, తదితర పార్టీల నుండి వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారు. హనుమాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా ఎంపికైన తిరుపతిరెడ్డిని పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కాలప్ప ,నాయకులు సయ్యద్ ,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాధవరం గ్రామ సర్పంచ్ గా రాయపోళ్ళ మొగులన్న గణ విజయం:



**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 17, )**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాదారం గ్రామ సర్పంచ్ గా రాయపోల మొగులన్న గెలుపొందడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ మాధవరం గ్రామం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం మాధవరం గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం తో రాయప్పోల్ల మొగులన్న అభినందిస్తూ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆర్. కొండన్న, వెంకట్రాములు, తిరుపతయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నూతన కమిటీ ఎన్నిక

**అక్షరకలం నాంపల్లి**

నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటయు)నూతన కమిటీ నాంపల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) మండల అధ్యక్షులు రేవల్లి



యాదయ్య సమక్షంలో నూతన కమిటీ వేయడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులు వాష్పాక గోవర్ధన్ ఉపాధ్యక్షులు జింకల వెంకటయ్య కార్యదర్శి గుర్రం ఆంజనేయులు సహాయ కార్యదర్శి సన్నాయిల వెంకటయ్య కోశాధికారి కాంసెట్టి శంకర్ మరియు కమిటీ మెంబర్లుగా శెట్టిపల్లి రామస్వామి లింగం యాదయ్య రెడ్డి మల్ల ముత్యాలు లను ఎన్నుకోవడం జరిగింది.

# కౌంటింగ్‌కు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేయాలి





## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షరకలం సూర్యాపేట**

మఠంపల్లి మండల కేంద్రంలోని వివేకవర్ధని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని, కౌంటింగ్ ఏర్పాట్లను ఆయన బుధవారం పరిశీలించారు. వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఉన్న బ్యాలెట్ బాక్స్ లను పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ హాలుకు పోలీసు బందోబస్తు మధ్య తరలించాలని కౌంటింగ్ చేసేటప్పుడు ఓటు ఏ అభ్యర్థికి చెందిందో నిర్ధారించిన తర్వాతనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. మేళ్లచెరువు, మఠంపల్లి లాంటి పెద్ద గ్రామపం చాయతీలలో ఒకే గదిలో మూడు నుంచి నాలుగు కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసి త్వరగా ఫలితాలు ప్రకటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆర్ఓ కి సహాయకులుగా ఏఆర్వోలు ఉంటారని మొత్తం కౌంటింగ్ ప్రక్రియ వీడియోగ్రఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లడించిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు నోటీస్ జారీ చేయాలని,ఒకవేళ బుధవారం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించలేకపోతే గురువారం ఉదయం నిర్వహించేలా రెండో నోటిస్ జారీ చేయాలని అయినప్పటికీ ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేదుకు సాధ్యం కాకపోతే గురువారం మధ్యాహ్నానికి నిర్వహించేలా మూడో నోటీస్ జారీ చేయాలని అన్నారు.మొదటి రెండు ఉప సర్పంచ్ ఎన్నిక సమావేశాలకు కోరం తప్పనిసరి అని మూడవ సమావేశానికి కోరం అవసరం లేదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.. కౌంటింగ్ ప్రక్రియ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు,సిబ్బంది,అభ్యర్థులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.మఠంపల్లి గ్రామపం చాయతీలోని 14 వార్డు లలో 6713 ఓట్లు ఉన్నాయని మధ్యాహ్నం 1:00 గంట వరకు 85 శాతం పోలింగ్ నమోదు అయిందని కలెక్టర్ కు ఆర్ వో వివరించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో జగదీష్,తహసిల్దార్ మంగా,ఆర్ వో, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రామారావు..

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డెంటల్ విభాగం, ఎన్.ఆర్.సి (పోషకాహార పునరుద్ధరణ కేంద్రం), ఎం.సి.హెచ్ (తల్లి%–%శిశు ఆరోగ్య) వార్డులను పరిశీలించారు. అక్కడ చికిత్స పొందుతున్న పిల్లలు మరియు గర్భిణీ మహిళల తల్లిదండ్రులతో మాట్లాడి, నాణ్యమైన చికిత్స, సరైన సంరక్షణ, సకాలంలో సేవలు





అందిస్తున్నామని భరోసా ఇచ్చారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ ఎం.నరేందర్ తో సమావేశమై, ఆసుపత్రిలో అమలవుతున్న తల్లి%–%శిశు ఆరోగ్య సేవలు, పోషకాహార సహాయం, వైద్యులు మరియు సిబ్బంది లభ్యత, అవసరమైన ఔషధాలు మరియు పరికరాలు, సంక్రమణ నియంత్రణ చర్యలు, పరిశుభ్రత మరియు పారిశుధ్యం, అలాగే రిఫరల్ సేవలు వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా మరియు ప్రభావవంతమైన వైద్య సేవలు అందేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, అవసరమైన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో ఎన్.ఆర్.సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత , బయో మెడికల్ ఇంజనీర్ రెడ్యా , ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ జ్యోతి , నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా పూర్తి అయిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పటిష్టమైన బందోబస్తు మధ్య కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ**


**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం:**




రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు.మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

# లోతుకుంట గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం

**వలిగొండ అక్షరకలం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లోతుకుంట గ్రామం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన గండు రాములు నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా ప్రధాన లక్ష్యమని పదవి కోసం కాదని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చానని అన్నారు. గ్రామ ప్రజలు నాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955